# సంఖ్యా కాండము 3వ అధ్యాయము

## అహరోను కుమారులు, లేవీయులకు యాజకులకు గల సంబంధము

1 యెహోవా సీనాయికొండమీద మోషేతో మాటలాడిన నాటికి అహరోను మోషేల వంశావళులు ఇవే. 2 అహరోను కుమారుల
పేరులు ఏవనగా తొలుతపుట్టిన నాదాబు అబీహు ఎలియాజరు ఈతామారు అనునవే. 3 ఇవి అభిషేకమునొంది యాజకులగునట్లు
అతడు వారిని ప్రతిష్ఠించెను. 4 నాదాబు అబీహులు సీనాయి అరణ్యమందు యెహోవాసన్నిధిని అన్యాగ్ని నర్పించినందున వారు యెహోవా
సన్నిధిని చనిపోయిరి. కలుగలేదు గనుక ఎలియాజరు ఈతామారును తమ తండ్రియైనఅహరోను ఎదుట యాజకసేవ చేసిరి. 5 మరియు
యెహోవా మోషేకు ఈలాగు సెలవిచ్చెను-నీవు లేవి గోత్రకులను తీసికొనివచ్చి6 వారు అతనికి పరిచారకులుగా ఉండునట్లు యజకుడై
న అహరోనుఎదుట వారిని నిలువబెట్టుము. 7 వారుప్రత్యక్షపు గుడా రము నెదుట మందిరపు సేవచేయవలెను. తాము కాపాడవలసిన
దానిని, సర్వసమాజము కాపాడవలసినదానిని, వారు కాపాడవలెను 8 మందిరపు సేవచేయుటకు ప్రత్యక్షపు గుడారముయొక్క ఉపకరణ
ములన్నిటిని, ఇశ్రాయేలీయులు కాపాడవలసినదంతటిని, వారే కాపాడవలెను. 9 కాగా నీవు లేవీయులను అహరోనుకును అతని
కుమారులకును అప్పగింపవలెను. వారు ఇశ్రాయేలీయులలో నుండి అతనివశము చేయబడినవారు. 10 నీవుఅహరోనును అతని
కుమారులను నియమింపవలెను. వారు తమ యాజకధర్మము ననుసరించి నడుచుకొందురు. అన్యుడుసమీపించిన యెడల వాడు మరణ
శిక్ష నొందును.

**Numbers 3:** ***The sons of Aaron,*** 3:1 These also *are* the generations of Aaron and Moses in the day *that* the LORD spake with Moses in mount Sinai. 3:2 And these *are* the names of the sons of Aaron; Nadab the firstborn, and Abihu, Eleazar, and Ithamar. 3:3 These *are* the names of the sons of Aaron, the priests which were anointed, whom he consecrated to minister in the priest's office. 3:4 And Nadab and Abihu died before the LORD, when they offered strange fire before the LORD, in the wilderness of Sinai, and they had no children: and Eleazar and Ithamar ministered in the priest's office in the sight of Aaron their father 3:5 And the LORD spake unto Moses, saying, 3:6Bring the tribe of Levi near, and present them before Aaron the priest, that they may minister unto him. 3:7 And they shall keep his charge, and the charge of the whole congregation before the tabernacle of the congregation, to do the service of the tabernacle. 3:8 And they shall keep all the instruments of the tabernacle of the congregation, and the charge of the children of Israel, to do the service of the tabernacle. 3:9 And thou shalt give the Levites unto Aaron and to his sons: they *are* wholly given unto him out of the children of Israel. 3:10 And thou shalt appoint Aaron and his sons, and they shall wait on their priest's office: and the stranger that cometh nigh shall be put to death.

## లేవీయులు తొలిచూలులకు బదులగుట

11 మరియు యెహోవా మోషేకు ఈలాగు సెలవిచ్చెను- ఇదిగో నేను ఇశ్రాయేలీయులలో తొలిచూలియైన ప్రతి మగపిల్లకు
మారుగ 12 ఇశ్రాయేలీయులలో నుండిలేవీయులను నా వశము చేసికొనియున్నాను. ప్రతితొలి చూలియు నాది గనుక లేవీయులు నా
వారైయుందురు. 13 ఐగుప్తుదేశము నేను ప్రతి తొలిచూలును సంహరించిన నాడు మనుష్యుల తొలి చూలులనేమి పశువుల తొలి
చూలులనేమి ఇశ్రాయేలీయులలో అన్నిటిని నాకొరకు ప్రతిష్టించుకొంటిని, వారు నావారైయుందురు. నేనే యెహోవాను.

***The Levites taken instead of the first-born.*** 3:11 And the LORD spake unto Moses, saying, 3:12 And I, behold, I have taken the Levites from among the children of Israel instead of all the firstborn that openeth the matrix among the children of Israel: therefore the Levites shall be mine; 3:13 Because all the firstborn *are* mine; *for* on the day that I smote all the firstborn in the land of Egypt I hallowed unto me all the firstborn in Israel, both man and beast: mine shall they be: I *am* the LORD.

## లేవీయుల సంఖ్య , విధులు

14 మరియు సీనాయి అరణ్యమందు యెహోవా మోషేకుఈలాగు సెలవిచ్చెను. 15 లేవీయుల పితరుల కుటుంబములను
వారివారి వంశములను లెక్కింపుము. ఒక నెల మొదలుకొని పైప్రాయముగల మగవారినందరిని లెక్కింపవలెను. 16 కాబట్టిమోషే
యెహోవా తనకు ఆజ్ఞాపించి నట్లు ఆయన మాటచొప్పున వారిని లెక్కించెను. 17 లేవీకుమారుల పేళ్లు గెర్షోను కహాతు మెరారి అనునవి.
18 చెర్షోను కుమారుల వంశకర్తల పేళ్లులిబ్నీ షిమీఅనునవి. 19 కహాతు కుమారుల వంశకర్తల పేళ్లు అమ్రాయి ఇస్హారుహెబ్రోను
ఉజ్జీయేలు అనువవి. 20 మెరారి కుమారుల వంశకర్తల పేళ్లు మాహలి మూషి. వారి వారి పితరుల కుటుంబముల చొప్పున ఇవి
లేవీయుల వంశములు. 21 లిబ్నీ యులు షిమీయులు గెర్షోను వంశస్థులు గెర్షోనీయులు వంశపువారువీరే. 22 వారిలో లెక్కింపబడిన
వారు. అనగా ఒక నెల మొదలుకొని పై ప్రాయముగల మగవారందరిలో లెక్కింబడినవారు ఏడువేల ఐదువందల మంది. 23 గెర్షోనీ
యుల వంశములు మందిరము వెనుకను, అనగా పడమటి దిక్కున దిగవలెను. 24 గెర్షోనీయుల పితరుల కుటుంబములో లాయేలు
కుమారుడైన ఎలీయాసాపు ప్రధానుడు 25 ప్రత్య క్షపు గుడారములో గెర్షోను కుమారులు కాపాడవలసిన నేవనగా, మందిరమ గుడారము

దాని పైకప్పు ప్రత్యక్షపు గుడారము ద్వారపు తెరయు 26 ప్రాకారయపనికలు మందిరమునకును బలిపీఠమునకును చుట్టునున్న ప్రాకా
ద్వారపు తెరయు దాని సమస్త సేవకొరకైన త్రాళ్లును. 27 కహాతు వంశమేదనగా, అమ్రామీయుల వంశము ఇస్హారీయుల వంశము
హెబ్రోనీయుల వంశము ఉజ్జీయేలీ యుల వంశము;ఇవి కహాతీయుల వంశములు. 28 ఒక నెల మొదలుకొని పైప్రాయముగల మగ
వారందరి లెక్క చూడగా ఎనిమిదివేల ఆరువందలమంది పరిశుద్ధస్థలమును కాపాడవలసినవారైరి. 29 కహాతు కుమారుల వంశములు
మందిరమయొక్క ప్రక్కను, అనగా దక్షిణదిక్కున దిగవలసినవారు 30కహాతీయుల వంశముల పితరుల కుటుంబమునకు ప్రధానుడు
ఉజ్జీయేలు కుమారుడైన ఎలీషాపాను. 31వారు మందసము బల్ల దీపవృక్షము వేదికలు తాము సేవ చేయు పరిశుద్ధస్థలములోని ఉపకరణ
ములు అడ్డ తెరయు కాపాడి దాని సమస్త సేవయు జరుపవలసినవారు. 32యాజకుడైన అహరోను కుమారుడగు ఎలియాజరు లేవీయుల
ప్రధానులకు ముఖ్యుడు. అతడు పరిశుద్ధస్థలమును కాపాడు వారిమీద విచారణకర్త. 33 మెరారి వంశమేదనగా, మహలీయుల
వంశము మూషీయుల వంశము; ఇవి మెరారి వంశములు. 34 వారిలో లెక్కింపబడిన వారెందరనగా, ఒక నెల మొదలుకొని
పైప్రాయముగల మగవారందరు ఆరువేల రెండువందల మంది. 35 మెరారీయుల పితరుల కుటుంబములో అబీహాయిలు కుమారుడైన
సూరీయేలు ప్రధానుడు. వారు మందిరమునొద్ద ఉత్తరదిక్కున దిగవలసినవారు. 36 మెరారి కుమారులు మందిరముయొక్క పలకలను
దాని అడ్డకఱ్ఱలను దాని స్తంభములను దాని దిమ&మలను దాని ఉపకరణము లన్నిటిని దాని సేవకొరకైనవన్నిటిని 37 దాని చుట్టునున్న
ప్రాకారస్తంభములను వాటి దిమ్మలను వాటి మేకులను వాటి త్రాళ్ళను కాపాడవలసినవారు. 38 మందిరము ఎదుటి తూర్పు దిక్కున,
అనగా ప్రత్యక్షపు గుడారము ఎదుటి పూర్వదిశయందు దిగవలసినవారు మోషే అహరోనులు అహరోను కుమారులు; ఇశ్రాయేలీయులు
కాపాడవలసిన పరిశ్ధ స్థలమును వారే కాపాడవలెను.అన్యుడు సమీపించినయెడల అతడు మరణశిక్ష నొందును.39 మోషే అహరోనులు
యెహోవా మాటనుబట్టి, తమతమ వంశములచొప్పున లెక్కించిన లేవీయులలో లెక్కింపబడిన వారందరు, అనగా ఒక నెల మొదలుకొని
పైప్రాయముగల మగవారందరు ఇరువది రెండు వేలమంది.

***The Levites numbered by their families, Their duties.*** 3:14 And the LORD spake unto Moses in the
wilderness of Sinai, saying, 3:15 Number the children of Levi after the house of their fathers, by their families: every male from a
month old and upward shalt thou number them. 3:16 And Moses numbered them according to the word of the LORD, as he was
commanded. 3:17 And these were the sons of Levi by their names; Gershon, and Kohath, and Merari. 3:18 And these *are* the
names of the sons of Gershon by their families; Libni, and Shimei. 3:19 And the sons of Kohath by their families; Amram, and
Izehar, Hebron, and Uzziel. 3:20 And the sons of Merari by their families; Mahli, and Mushi. These *are* the families of the
Levites according to the house of their fathers. 3:21 Of Gershon *was* the family of the Libnites, and the family of the Shimites:
these *are* the families of the Gershonites. 3:22 Those that were numbered of them, according to the number of all the males, from
a month old and upward, *even* those that were numbered of them *were* seven thousand and five hundred. 3:23 The families of the
Gershonites shall pitch behind the tabernacle westward. 3:24 And the chief of the house of the father of the Gershonites *shall be*
Eliasaph the son of Lael. 3:25 And the charge of the sons of Gershon in the tabernacle of the congregation *shall be* the tabernacle,
and the tent, the covering thereof, and the hanging for the door of the tabernacle of the congregation, 3:26 And the hangings of
the court, and the curtain for the door of the court, which *is* by the tabernacle, and by the altar round about, and the cords of it for
all the service thereof. 3:27 And of Kohath *was* the family of the Amramites, and the family of the Izeharites, and the family of
the Hebronites, and the family of the Uzzielites: these *are* the families of the Kohathites. 3:28 In the number of all the males,
from a month old and upward, *were* eight thousand and six hundred, keeping the charge of the sanctuary. 3:29 The families of the
sons of Kohath shall pitch on the side of the tabernacle southward. 3:30 And the chief of the house of the father of the families of
the Kohathites *shall be* Elizaphan the son of Uzziel. 3:31 And their charge *shall be* the ark, and the table, and the candlestick, and
the altars, and the vessels of the sanctuary wherewith they minister, and the hanging, and all the service thereof. 3:32 And Eleazar
the son of Aaron the priest *shall be* chief over the chief of the Levites, *and have* the oversight of them that keep the charge of the
sanctuary. 3:33 Of Merari *was* the family of the Mahlites, and the family of the Mushites: these *are* the families of Merari. 3:34
And those that were numbered of them, according to the number of all the males, from a month old and upward, *were* six
thousand and two hundred. 3:35 And the chief of the house of the father of the families of Merari *was* Zuriel the son of Abihail:
*these* shall pitch on the side of the tabernacle northward. 3:36 And *under* the custody and charge of the sons of Merari *shall be*
the boards of the tabernacle, and the bars thereof, and the pillars thereof, and the sockets thereof, and all the vessels thereof, and
all that serveth thereto, 3:37 And the pillars of the court round about, and their sockets, and their pins, and their cords. 3:38 But
those that encamp before the tabernacle toward the east, *even* before the tabernacle of the congregation eastward, *shall be* Moses,
and Aaron and his sons, keeping the charge of the sanctuary for the charge of the children of Israel; and the stranger that cometh
nigh shall be put to death. 3:39 All that were numbered of the Levites, which Moses and Aaron numbered at the commandment
of the LORD, throughout their families, all the males from a month old and upward, *were* twenty and two thousand.

## ఇశ్రాయేలీయుల తొలిచూలుల సంఖ్య, పెచ్చు సంఖ్య మారకము

40 మరియు యెహోవా మోషేకు ఈలాగు సెలవిచ్చెను - నీవు ఇశ్రాయేలీయులలో ఒక నెల మొదలుకొని పైప్రాయముగల
తొలిచూలియైన ప్రతి మగవానిని లెక్కించి వారి సంఖ్యను వ్రాయుంచుము. 41 నేనే యెహోవాను; నీవు ఇశ్రాయేలీయులలో తొలిచూలి

యైన ప్రతి మగపిల్లకు మారుగా లేవీయులను ఇశ్రాయేలీయుల పశువులలో తొలిచూలియైన ప్రతిదానికి మారుగా లేవీయుల పశువులను
నా నిమిత్తము తీసికొనవలెను. 42 కాబట్టి యెహోవా తనకు ఆజ్ఞాపించినట్లు మోషే ఇశ్రాయేలీయులలో తొలుత పుట్టినవారందరిని
లెక్కించెను. 43 వారిలో లెక్కింపబడిన వారి సంఖ్య, అనగా ఒక నెల మొదలుకొని పైప్రాయముగల తొలిచూలి మగవారందరి సంఖ్య
యిరువది రెండువేల రెండువందల డెబ్బదిమూడు. 44 మరియు యెహోవా మోషేకు ఈలాగు సెలవిచ్చెను 45- నీవు ఇశ్రాయేలీయులలో
తొలిచూలియైన ప్రతివానికి మారుగా లేవీయులను వారి పశువులకు ప్రతిగా లేవీయుల పశువులను తీసికొనుము. లేవీయులు నావారై
యుందురు; నేనే యెహోవాను. 46 ఇశ్రాయేలీయులకు తొలుత పుట్టిన వారిలో లేవీయులకంటె రెండువందల డెబ్బది ముగ్గురు ఎక్కువై
నందున శేషించినవారియొద్ద తలకొక అయిదేసి తులముల వెండిని తీసికొనవలెను. 47 పరిశుద్ధమైన తులము చొప్పున వాటిని తీసి
కొనవలెను. తులము ఇరువది చిన్నములు. 48 వారిలో ఎక్కువమంది విమోచనకొరకు ఇయ్యబడిన ధనమును అహరోనుకు అతని
కుమారులకును ఇయ్యవలెను. 49 కాబట్టి మోషే లేవీయులవలన విడిపింప బడినవారికంటె ఆ యెక్కువైన వారియొక్క విమోచన
ధనమును తీసికొనెను. 50 పరిశుద్ధమైన తులముచొప్పున వెయ్యి మూడువందల అరువదియైదు తులముల ధనమును ఇశ్రాయేలీయుల
జ్యేష్ఠకుమారుల యొద్ద తీసికొనెను. 51 యెహోవా మోషే కాజ్ఞాపించినట్లు యెహోవా నోటి మాటచొప్పున అహరోనుకును అతని
కుమారులకును విడిపింపబడినవారి విమోచన ధనమును మోషే యిచ్చెను

***The first-born are numbered.*** 3:40 And the LORD said unto Moses, Number all the firstborn of the males of the
children of Israel from a month old and upward, and take the number of their names. 3:41 And thou shalt take the Levites for me
(I *am* the LORD) instead of all the firstborn among the children of Israel; and the cattle of the Levites instead of all the firstlings
among the cattle of the children of Israel. 3:42 And Moses numbered, as the LORD commanded him, all the firstborn among the
children of Israel. 3:43 And all the firstborn males by the number of names, from a month old and upward, of those that were
numbered of them, were twenty and two thousand two hundred and threescore and thirteen. 3:44 And the LORD spake unto
Moses, saying, 3:45 Take the Levites instead of all the firstborn among the children of Israel, and the cattle of the Levites instead
of their cattle; and the Levites shall be mine: I *am* the LORD. 3:46 And for those that are to be redeemed of the two hundred and
threescore and thirteen of the firstborn of the children of Israel, which are more than the Levites; 3:47 Thou shalt even take five
shekels apiece by the poll, after the shekel of the sanctuary shalt thou take *them:* (the shekel *is* twenty gerahs:) 3:48 And thou
shalt give the money, wherewith the odd number of them is to be redeemed, unto Aaron and to his sons. 3:49 And Moses took the
redemption money of them that were over and above them that were redeemed by the Levites: 3:50 Of the firstborn of the
children of Israel took he the money; a thousand three hundred and threescore and five *shekels,* after the shekel of the sanctuary:
3:51 And Moses gave the money of them that were redeemed unto Aaron and to his sons, according to the word of the LORD, as
the LORD commanded Moses.